నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శనివారం 04, జనవరి 2025 పేజీలు: 04




## మానవత్వం చాటుకున్న

# యశస్వినిరెడ్డి

### రోడ్డు ప్రమాద బాధిత క్షతగాత్రులకు పరామర్శ

- 108కి స్వయంగా ఫోన్ చేసి ఘటనా స్థలానికి రప్పించిన ఎమ్మెల్యే
- జనగామ ఏరియా ఆస్పత్రికి తరలింపు
- మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన
- బాధితులకు అండగా ఉంటానని హామీ

జనగమ, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-జనవరి 03:

హైదరాబాద్ నుంచి తన నియోజకవర్గం పాలకుర్తికి వస్తున్న సమయంలో జనగామ ఫ్లైఓవర్ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగిందని గమనించిన ఎమ్మెల్యే మిగతా 2లో..



## ఘనంగా సిఎంఆర్ హైస్కూల్

# 25వ వార్షికోత్సవం

- ఉత్తమ విద్యార్థులను అభినందించిన మల్లారెడ్డి
- మీ అందరి ఆశీర్వాదంతో ఎంపీ మంత్రి ఎమ్మెల్యేను అయ్యాను: మల్లారెడ్డి

వివరాలు 02లో..






## మహిళల అక్షరాస్యత కోసం పాటుపడ్డ

# సావిత్రీబాయి పూలే

### అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 3:

చారకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి పరిష్కరించుకొని పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం చాలా హర్షనీయంగా ఉందని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జడ్పీ హైస్కూల్లో మహిళా ఉపాధ్యాయులకు మిగతా 2లో..



## మహిళల అక్షరాస్యత కోసం పాటుబడ్డ
# సావిత్రిబాయి పూలే

(మొదటిపేజీ తరువాయి..)

సన్మానించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయము హర్షించ దగినది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అన్ని వర్గాల ప్రజలు స్వాగతించవలసిన విషయం సావిత్రిబాయి పూలే మహిళల అక్షర శతను చేయడానికి ఎంతో శ్రమించారు ఆమె త్యాగాన్ని కృషిని గుర్తించడం చాలా సంతోషకరమైన విషయము గత గత ప్రభుత్వానికి ఇలాంటి మంచి ఆలోచనలు రాలేదు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కుటుంబ స్వార్థం కోసం మాత్రమే పనిచేసింది కాంగ్రెస్



ప్రభుత్వం బిసి బడుగు బలహీన వర్గాల కోసం వారి గుర్తింపు కోసం పనిచేస్తుందని చెప్పడానికి ఇదే గొప్ప ఉదాహరణ అని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మహిళా టీచర్లు సావిత్రిబాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాల్సిన అవసరము ఎంతగానో ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న యశస్విని రెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

యశస్విని రెడ్డి .. తక్షణమే తమ వాహనాన్ని ఆపి క్షతగాత్రులను పరామర్శించారు. క్షతగాత్రులను పరామర్శించడం ప్రమాదస్థలంలో గాయపడినవారి వద్దకు వెళ్లి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. 108 అంబులెన్స్ కు స్వయంగా ఫోన్ చేసి సత్వరమే అక్కడికి చేరుకోవాలని కోరారు. అంబులెన్స్ వచ్చే వరకు వారు అక్కడే ఉండి, బాధితులకు తక్షణ అవసరమైన సహాయం అందించారు. క్షతగాత్రులను జనగామ ఏరియా హాస్పిటల్ కు పంపించి, సంబంధిత డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. యశస్విని ఝాన్సీ రెడ్డి తనలో ఉన్న మానవతా దృక్పథాన్ని మరోసారి చూపించారు. ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా, సమాజానికి అవసరమైనప్పుడు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.



## ఘనంగా సిఎంఆర్ హైస్కూల్
# 5వ వార్షికోత్సవం

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 03:

కంటోన్మెంట్ నియోజకవర్గం బోయిన్‌పల్లి మల్లారెడ్డి గార్డెన్‌లో సీఎంఆర్ హైస్కూల్ 25వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీమంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి హాజరయ్యారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఉత్తమ విద్యార్థులను సన్మానించి, సంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. చామకూర మల్లారెడ్డి పూలు అమ్మి, పాలు అమ్మి, పాఠశాలలను నడిపిస్తూ, సీఎంఆర్ యూనివర్సిటీ నుండి ఎంతోమంది ఇంజనీర్లను, డాక్టర్లను, తయారు చేసిన ఘనత సిఎంఆర్ యూనివర్సిటీకే దక్కుతుందని అన్నారు. మీ అందరి ఆశీర్వాదం వల్ల ఎంపీ, మంత్రి, ఎమ్మెల్యేను అయ్యానని, మీ అందరికి సేవ చేస్తానని, మా పాఠశాల, యూనివర్సిటీలో చదివే విద్యార్థులందరికీ మంచి భవిష్యత్తు ఇచ్చే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ యజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 'సావిత్రి భాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం'
### కులనిర్మూలనా పోరాట సమితి

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 3:

సామాజిక విషవ కారిణి భారతదేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు స్వావిత్రిభాయి పూత ఆశయులను మనమంతా క్రమ శిక్షణలో కొన సాగిద్దామని కులబెరులవారి పోరాట సమితి రాష్ట్ర కమిటి నాయకులు పిలుపునిచ్చారు. మన్నామార్‌లోని అంబేద్కర్ గ్రంథాలయంలో, కులదిర్మూలనా పోరాట సమితి నాయకులు ముద్దు మారి లక్ష్మినారాయణ, మంతటి పర్వతాలు ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిభాయి పూలే 194వ, జన్మదిన వేడుకలో పాల్గొని ప్రసంగించారు.ముందుగా మన్ననూర్ కార్చదర్శి, భీముడు సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి పూలమాల అలంకరణ చేయ విటిడిప ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకు ప్రసాద్ జ్యోతి ప్రజ్వలను వెలిగించారు.ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ ప్రతి జనవరి 3న ఉమెన్స్ టీచర్స్ డే జరుపుకోవాలని సర్క్యులర్ తీసుకరావటం శుభ పరిణామమన్నారు. కార్యక్రమంలో మద్దెల లింగయ్య, పెర్ముల బాలస్వామి, ఆటో యుగానియన్ నాయకులు బొంత చాలకృష్ణ, ఆదివా సీ నాయకులు మల్లిఖార్జున్ బీసీ సంఘం నాయకులు మండల కృష్ణయ్య, మాలమహానాడు ఒక్క జునార్ధన్, బుడిగమళ్ళ శ్రీమ వాసులు తదితరులున్నారు.

## సావిత్రిబాయి పూలే ఆదర్శ మహిళా ఉపాధ్యాయురాలు

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 3:

195వ శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని బొమ్మనపల్లి పాఠశాలలో ఘనంగా జరుపుకోవడం జరిగినది పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో పాటుగా గ్రామంలోని బలహీన వర్గాలకు చెందిన విద్యావంతులైన ఇందులో సన్మాన గ్రహీతలు రామేశ్వరమ్మ, రజిత, వసంత, సువర్ణ ఐదు మంది మహిళా మణులకు సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమానికి గ్రామంలోని యువకులు విద్యాభిమాను దాదాపుగా 60 మంది వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని సావిత్రి పూలే జీవిత విశేషాలతో పాటుగా ఆమెకు సహకరించిన ఫాతిమా షేక్. సుగుణ బాయిల గురించి ఆమె నెలకొల్పిన బాలికల పాఠశాలల గురించి చదువు యొక్క విలువ గురించి విద్యార్థి విద్యార్థులకు తెలియజేస్తూ సావిత్రిబాయి ధైర్య సాహసాలను దాన గుణాన్ని త్యాగనిరతిని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతీరాం ఉపాధ్యాయులు జ్యోతిలాల్



డాకులాల్ బిక్కురాథోడ్ తిరుపతయ్య చంద్రునాయక్ గోపాల్ రేణుక తో పాటుగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సువర్ణ ఎక్స్ ఎంపీటీసీ శ్రీనివాసులు ధర్మానాయక్ బొడ్కా నాయక్ నరసింహ సాయిబాబు ఆంజనేయులు అంబేద్కర్ సంఘ నాయకులు, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వా ఆలయంలో
# ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 3:

తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన అచ్చంపేట నియోజకవర్గం లోని చారకొండ మండలం శిరిసినగండ్ల గ్రామంలో వెలిసినటువంటి సీతారామచంద్రస్వామిని దేవస్థానానికి సందర్శించిన అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం జరిగినది. ఈ సందర్భంగా సిరిసనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేయడం జరిగినది. ఏప్రిల్ మాసంలో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు దేవస్థానము మరియు అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. సీతారామచంద్రస్వామి దేవాలయ పరిసర ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేయ మరుగుదొడ్లు నిర్మాణానికి మరియు ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణకు ఆలయ వేద పండితులు ఆశీర్వాచనం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో చారకొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు స్థానిక నాయకులు పాల్గొనడం జరిగినది.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఆవిష్కరణ

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ రాయపర్తి**

రాయపర్తి మండలం మైలారం గ్రామంలో గౌడ సంఘము వినతి మెరకు ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాపన్న గౌడ్ విగ్రహం ఈ సందర్భంగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి, బహుజన నాయకుడు తెలంగాణలో రాజ్యాధికారాన్ని దక్కించుకున్న తొలి కల్లుగీత కార్మికుడు బహుజనుల ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చునని నిరూపించిన గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఊరు కొడితేనేమి ఫలం? పల్లె కొడితేనేమి ఫలం? కొడితే గోల్కొండనే కొట్టాలి' అని 17వ శతాబ్దంలోనే దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన




పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న (1650–1709). ఒక సాధారణ కులంలో జన్మించి ఆనాటి సామాజిక వ్యవస్థలోనున్న ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు అని మాట్లాడారు ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డిలి, బి ఆర్ ఎస్ మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, కోలా సంపత్, బైరు యాకన్న, మైలారం గౌడ సంఘము అధ్యక్షులు కోలా కొమురయ్య,లి ఉప సర్పంచ్ జలగం శ్రీను,కార్యదర్శి కోలా అనిల్,గౌడ సంఘము నాయకులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ కొత్త కల్పన కు సావిత్రిబాయి పూలే అవార్డు

## అసెంబ్లీ డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ చేతుల మీదుగా కొత్త కల్పన కు ఘనంగా సన్మానం

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 3:

సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను రవీంద్ర భారతిలో సావిత్రిబాయి పూలే మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు వివిధ రంగాలలో రాణించి ఇతరు మహిళాకు ఆదర్శప్రాయంగా నిలిచిన మహిళలను ఘనంగా సన్మానించి అవార్డులు అందజేశారు. సికింద్రాబాద్ కు చెందిన జర్నలిస్ట్ కొత్త కల్పన సోషల్ మీడియా ఆర్గనైజర్ గా ఎంతో మంది మహిళలకు, యువతకు,యువతికి ఆదర్శంగా నిలిచిన కొత్త కల్పన కు రవీంద్ర భారతిలో తెలంగాణ అసెంబ్లీ డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించి, సావిత్రిబాయి పూలే అవార్డును కొత్త కల్పనకు అందజేశారు. మహిళలు వివిధ రంగాలలో రాణించి, సేవ చేసిన వారిని గుర్తించి సావిత్రిబాయి పూలే మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రవీంద్ర భారతి లో ఇంత మంది మహిళలకు సన్మానించిన బెల్లం మాధవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్ట్ కొత్తన కల్పన . పట్టు వదలకుండా కృషి చేస్తే మహిళలు అన్ని రంగాలలో విజయం సాధిస్తారని కొత్త కల్పన మహిళలకు సూచించారు.

# మహిళల చదువు కోసం కృషిచేసిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే



**సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్.**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 03:

మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి, సంఘసంస్కర్త, భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ అన్నారు. న్యూ బోయిన్ పల్లి బాపూజీనగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక బాలికల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని, డిప్యూటీ డి.ఈ.ఓ బాలు నాయక్, వి.ఆర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నందకిషోర్ లతో కలిసి, జంపన ప్రతాప్, మహిళా టీచర్లను శాలువాతో ఘనంగా సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి 2025 డైరీలను అందజేశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... బాలికలు చదువుకునేందుకు పాఠశాలను ఏర్పాటు చేశారని, స్త్రీలలో సైతం విద్యాభివృద్ధికి కృషిచేసిన తోలి మహిళా ఉపాధ్యాయురాలని, మహిళలకు మార్గదర్శకమని, మహిళల కోసం ఆమె చేసిన పోరాటం, త్యాగం చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ బాలు నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు వీరలక్ష్మి, వాణిశ్రీ, పద్మావతి, సరితా, శోభారాణి, అనిత, సౌజన్య, మనీషా, హరనాథ్, స్థానిక నాయకులు అజిత్ కళ్యాణ్, కంపెల్లి శ్రీకాంత్, షకీబ్, మౌలా, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శప్రాయం

**లి హెచ్ఎం లీల శోభారాణి**

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 03




దేశంలో ఆడపిల్లల చదువు వారి అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారని, ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని బొమ్మకల్లు జెడ్పి ఉన్నత పాఠశాల హెచ్ఎం లీలా శోభారాణి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మండలంలోని వివిధ పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఆమె చిత్ర పటాలకు పూలమాల వేసిన నివాళు లర్పించారు. మండలంలోని బొమ్మ కల్లు ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్ఎం లీలా శోభారాణి మాట్లాడారు. మహిళల అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే కృషి మరువలేనిదన్నారు. ఆడపిల్లలకు విద్య నేర్పించడంలో ఆమె ముందున్నారని కొనియాడారు. మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా సావిత్రీబాయి పని చేశారని గుర్తుచేశారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**-ఆవిష్కరించిన టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్**

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 03

ఉపాధ్యాయుల సమస్యల సాధనలో టిపిటిఎఫ్ ముందు ఉంటుందని ఆ సంఘం ఆ సంఘం మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ అన్నారు. మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం టీపీటీఎఫ్ 2025 క్యాలెండర్ ను ఎంఈఓ బుధవారం శ్రీనివాస్ తో చిక్కాల సతీష్ ఆవిష్కరించారు. అనంతరం ఎంఈవో ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీపీటీఎఫ్ నిబద్ధత కలిగిన సంఘం అని పేర్కొన్నారు. విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు, పాఠశాలల పరిరక్షణకు తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు ఐలయ్య, రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వల్లాల శ్రీనివాస్, మండల నాయకులు రాజలింగం, రమేష్,వెంకటేశ్వర్లు,యుగేందర్, గౌరీశంకర్, ప్రభాకర్,దయాకర్, లక్ష్మయ్య, మురళి, లావణ్య, చిరంజీవి, అరుణ, అంబాభవాని, తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికులు కనిపిస్తే 1098,డయల్ 100కు సమాచారం అందించండి

**బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి**

**చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు.**

**జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ %xుూ**

మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 03



జనవరి 1 నుండి 31వ తారీఖు వరకు వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్-%శ×% లో భాగంగా ఆపరేషన్ స్మైల్ పోస్టర్స్ ను విడుదల చేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %xుూ% చైల్డ్ వెల్ఫేర్ అధికారులు. జిల్లాలోని రెండు సబ్ డివిజన్లయిన మహబూబాబాద్, తొర్రుర్ సబ్ డివిజన్లలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమన్వయంతో విధులు నిర్వర్తించి,జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం కృషి జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.ఆపరేషన్ -స్మైల్ %శ×% కి సంబందించిన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశ నిర్వహణతో పాటు,వివిధ విభాగాల అధికారులతో కలిసి ఆపరేషన్ స్మైల్-%శ×% పోస్టర్లను ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ స్మైల్ - %శ్రీ% కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,18సంవత్సరాల లోపు తప్పిపోయిన, కిరాణం షాపులు, మెకానిక్ షాపులలో,హొటళ్లలో, ఫ్యాక్టరీ లలో పనిచేస్తున్న బాల కార్మికులను వదిలివేయబడిన పిల్లలను,రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి అప్పగించడం లేదా చైల్డ్ కేర్ హొూమ్ కు పంపించడం జరుగుతుందన్నారు.చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన వెట్టి చాకిరీ చేయించిన వారిపై నూతన చట్టాలను అనుసరించి క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు.బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి సాధ్యమవుతుందని,ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ పేర్కొన్నారు.

జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని భాద్యతగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ సీఐ హతిరం,%ఐజ=దీ% సీఐ సత్యనారాయణ, ఎస్. బి సీఐ చంద్రమౌళి,%జఔజ% ఛైర్పర్సన్ నాగావని ,%దీ=దీ% కోఆర్డినేటర్ లక్ష్మి, %జఔజ% మెంబెర్ డేవిడ్ , చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ వెంకటేష్ సూపెర్వైసోర్ కళ్యాణి సుప్రజ అధికారులు,సిబ్బంది,ఆపరేషన్ స్మైల్ టీంలు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయం

## బిఎస్ఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ బోరెల్లి సురేష్

ఫోకస్ న్యూస్, తార్నాక కంటోన్మెంట్ జనవరి 03:




చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఓయూ ఇన్ చార్జ్ కల్వకుర్తి శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజా ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించడం రాష్ట్ర సభండ వర్గాలు హర్షించదగ్గ విషయమని, ప్రజా ప్రభుత్వంలో బీసీలకు సముచిత గౌరవం కల్పించడం మంచి పరిణామం అని అన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రి మండలికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ.ఎస్టీ.బీసీ.మైనార్టీ ప్రజల చిరకాల స్వప్నం అయినా సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ఏళ్ల తరబడి డిమాండ్ ఉన్నా, ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ స్వాగతిస్తుందని అన్నారు. సావిత్రిబాయి పూలే బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగు నింపిన మహాయోధురాలని, మనువాదుల ఆటంకాలను లెక్కచేయకుండా ప్రతి దళిత బహుజన బిడ్డలకు చదువు నేర్పిన నిజమైన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని అన్నారు. దేశంలోనే తొలిసారిగా శూద్రులకు పాఠశాల నిర్మించి విద్యను అందించిన సావిత్రిబాయి పూలేకు దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించి జరుపుకోవడం సావిత్రి బాయి పూలేకు ఇచ్చే సముచిత గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఆరెకంటి శ్రీకాంత్, మంద మల్లేష్, కరుణాకర్, మహేష్, మోహన్, రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే అశస్విని ఝూన్సీరెడ్డికి శుభాకాంక్షలు

## తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ మహబూబాబాద్ ( టీజేఏ) జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 03

తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝూన్సీ రెడ్డి కి శుక్రవారం వార్తా ప్రభ తెలుగు దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ %౭%తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నూతన సంవత్సరం లో ప్రజల యొక్క సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ భవిష్యత్తులో మంత్రివర్గంలో సముచిత స్థానం చేకూరాలని సురేందర్ ఆకాంక్షించారు.



## భవిత లో ఘనంగాసావిత్రిబాయి పూలే జయంతి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సదాశివపేట్ (టౌన్) జనవరి :3

సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో ఈరోజు సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలని అలాగే మహిళలకు విద్యను అందించడంలో ఆమె చేసిన కృషి ఎనలేనిదని గుర్తు చేశారు విద్య వల్లే వ్యక్తి జీవితం మహోన్నత జీవితం గా మారుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమాన్ని అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం నుండి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించడం గర్వకారణం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భవిత కళాశాల డైరెక్టర్ మధుకర్ రెడ్డి రాజు అధ్యాపకులు మల్లేశం మహేష్ నిలోపత్తి రెడ్డి సుజాత సంతోషి మంజుల కే విజయలక్ష్మి లలిత ఎస్ విజయలక్ష్మి పావని నిఖిత షాజియా సుల్తానా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలేకు భారతరత్న ఇవ్వాలి

## అణగారిన వర్గాల మహిళలకు చదువు నేర్పిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే...

## కెవిపిఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 03



అణగారిన వర్గాల మహిళలను బయటకు తీసుకువచ్చి చదువులు నేర్పిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే కు ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రదానం చేయాలని కెవిపిఎస్ తోరూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల మహేష్, డోనక దర్గయ్య లు అన్నారు. శుక్రవారం రోజు తోరూర్ మండల కేంద్రంలో కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే నేటి విద్యార్థులకు ఆదర్శనీయమని, ఆడపిల్లలకు చదువు కోసం మొట్టమొదటిసారి పాఠశాలను స్థాపించి వారికి విద్యను అందించిన గొప్ప సంఘసంస్కర్త, అనేక అవమానాలను ఎదుర్కొని, నాటి మూఢచారాలకు వ్యతిరేకంగా మహిళలకు విద్యను అందించడమే ధ్యేయంగా పనిచేయడంలో అగ్రభాగాన నిలిచిన సావిత్రిబాయి పూలే, కృషి వల్లనే నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళుతున్నారని, చదువుల తల్లి అంటేనే సావిత్రిబాయి పూలే అని, నాడు సమాజంలో ఉన్న అనేక సాంప్రదాయాలను ఎదిరించి బాలికలకు విద్యను అందించడం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలేను నేటి యువత స్మరించుకోవాలని ఆమె ఆశలను సాధించాలని వారు పిలుపునిచ్చారు.

# వైకుంఠ (ముక్కోటి ఏకాదశి) శుభ ఆహ్వాన కరపత్రికను పులిమామిడి రాజుకు అందచేయుట

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సదాశివపేట్ (టౌన్) జనవరి :3



సదాశివపేట పట్టణంలోని తన నివాసంలో ముక్కోటి ఏకాదశి శుభ ఆహ్వాన కరపత్రికను శ్రీ వెంకటాచల దివ్య క్షేత్రం, వెంకటాపూర్ గ్రామం, సంగారెడ్డి జిల్లా ఆలయ కమిటీ వారు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజుకు అందించి వేడుకలకు ఆహ్వానించడం జరిగింది. ఇట్టి వేడుకలు తేది: 10- 01-2025 శుక్రవారం రోజున నిర్వహించబడును. ఉదయం 4 గంటలకు స్వామి వారికి సుప్రభాతసేవ, 5 గంటలకు గరుడ సేవ, వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం, ప్రతేక అర్చనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటములు భజనలు, పల్లకి సేవలు నిర్వహించబడును. తేదీ 12-01 -2025 ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు గోదా రంగనాథ కళ్యాణోత్సవం నిర్వహించబడును. ఇట్టి కార్యక్రమంలో పాల్గొనే భక్తులు 1,116 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోగలరని ఆలయ కమిటీ వారు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆ భగవంతుని కృపకుపాత్రులు కావాల్సిందిగా పులిమామిడి రాజు పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు చిల్వేరి వెంకటేశం, గౌరవ అధ్యక్షులు సుధాకర్ గుప్తా, జగదీశ్వర్ పంతులు, సహాయ కార్యదర్శి బల్ రామ్ శ్రీనివాస్, కోశాధికారి షో లాపురం రాజు, సోమ శంకర్, తాలెల్మ రాము మొదలగు వారు పాల్గొన్నారు.

# మహిళా శక్తి అనంతమైనది

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సదాశివపేట్ (టౌన్) జనవరి :3

సదాశివాపేట పట్టణం లో 11వ వార్డు కౌన్సిలర్ ఓదెల రాజేశ్వరి మాణిక్ రావు. జ్యోతిరావు సావిత్రి జయంతి, మహిళ టీచర్స్ డే సందర్భంగా శుక్రవారం నాడు 11వ వార్డులోని విశ్వభారతి పబ్లిక్ పాఠశాలలోని మహిళ టీచర్లకు 11వ వార్డు కౌన్సిలర్ ఓదెల రాజేశ్వరి మాణిక్ రావు ఆధ్వర్యంలో శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఓదెల రాజేశ్వరి మాణిక్ రావు మాట్లాడుతూ మహిళా శక్తి అనంతమైనదని మహిళలు తలుచుకుంటే ఏ రంగంలోనైనా విజయం సాధిస్తారని, మహిళ అభల కాదు సభల అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులకు కౌన్సిలర్ చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య టీచర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.